AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.51/2021/SP/TS** **Date: 20-11-2021**

**శ్రీ సత్యసాయి ప్రశాంతినిలయంలో "పాలన మరియు ప్రజా విధానములలో మానవతా విలువలు" అను అంశంపై అఖిలభారత సర్వీసుల్లో ఉన్న IAS, IPS, IFoS అధికారులకు 5 రోజుల సదస్సు**

ఆత్మీయ సాయి సోదర సోదరీమణులకు
ప్రేమపూర్వక సాయిరాం!

మీ అందరితో ఒక ఆనందకరమైన విషయము (ప్రత్యేక సదస్సు) గురించి పంచుకొనదలచినాను.

ప్రేమ స్వరూపులైన భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో జనవరి 3 నుండి 7 వరకు (ఐదు రోజులు) శ్రీ సత్యసాయి ప్రశాంతినిలయంలో "పాలన మరియు ప్రజా విధానములలో మానవతా విలువలు" అను అంశంపై అఖిలభారత సర్వీసుల్లో ఉన్న IAS, IPS, IFoS మరియు ఇతర అధికారులకు సదస్సు నిర్వహింపబడును.

భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ వారి శిక్షణ విభాగము మరియు శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుయొక్క ముఖ్యలక్ష్యములు.

1) వ్యక్తిగతంగా, వృత్తిపరంగా అత్యుత్తమ ప్రతిభను, సమర్థతను చాటుటలో మానవతా విలువల పాత్ర గుర్తెరుగుట.
2) ప్రజా విధానాలను రూపొందించుటలో మరియు అమలు పరచుటలో విశ్వజనీన మానవతా విలువల పాత్రను అర్థం చేసుకొనుట.
3) శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను పరిశీలించుట.

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్య బోధల ఆధారంగా నిర్వహింపబడుతున్న సేవా కార్యక్రమాలను సందర్శించడం ద్వారా సేవలో ఉన్న ఈ క్రింది అంతరార్థములను సదస్సులో పాల్గొనేవారు తెలుసుకోగలుగుతారు.

1) సేవ విశ్వజనీనమని (కుల, మత, లింగ, వయో భేదాలకు అతీతం)
2) పూర్తి శిక్షణ పొందినవారు, వలసిన సాంకేతిక పరిజ్ఞానము, పరికరాలతో సేవ చేయవలెనని.
3) సేవను స్వచ్ఛందంగా చేయాలని.
4) సేవను పూర్తిగా ఉచితంగా, ప్రేమతో చేయాలని తెలుసుకుంటారు.

ప్రశాంతినిలయం కేంద్రంగా నిర్వహింపబడుతున్న విద్యా, వైద్య సంస్థలు, మొబైల్ హాస్పిటల్, సామాజిక సేవలను ప్రత్యక్షంగా దర్శించడం ఈ కార్యక్రమంలో ప్రత్యేకత.

అఖిలభారత అధ్యక్షుల వారి నుండి అందిన పూర్తి వివరములు జతపరచనైనవి.

ఈ ప్రత్యేక సదస్సు ద్వారా స్వామివారు బోధించిన మానవతా విలువలను సదస్సులో పాల్గొను ఉన్నత అధికారులు ఆకళింపు చేసుకొని పాలన మరియు ప్రజా విధానములలో ఆచరించేలా అనుగ్రహించమని మనందరమూ మనస్ఫూర్తిగా ప్రార్థిద్దాం.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్